బడిబాటకు వినూత్న ప్రచారం

19 వరకు నిర్వహించనున్న ప్రభుత్వం

- అమ్మ ఆదర్శ కమిటీలకే వసతుల కల్పన బాధ్యత
- రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షలు ఆదా అవుతాయంటూ వెల్లడి
- ప్రయివేటు మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే యత్నం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడం.. విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం నుంచి చేపట్టింది. ఈ ఏడాది ప్రభుత్వం వినూత్నంగా ఈ ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు వీలుగా తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేలా వారిని చైతన్యవంతులను చేస్తున్నది. ప్రయివేటు పాఠశాలల్లో చేరితే ఏడాదికి రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిస్తే ఆ డబ్బు ఆదా చేసే అవకాశముంటుందనీ, పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయొచ్చని సరికొత్త ప్రచారానికి సర్కారు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రయివేటుపై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నది.

విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి మొదలైన బడిబాట ఈనెల 19 వరకు నిర్వహిస్తారు. బడిఈడు పిల్లలను, బడిమానేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతోపాటు, విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. బడిబాట సందర్భంగా ప్రయివేటు స్కూళ్లపై మోజు తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచారం చేపట్టాలనీ, తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇతర బాగోగులు, బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించటం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

రూ.667 కోట్లతో సర్కారు బడులకు కొత్త హంగులు

రాష్ట్రంలో మొత్తం 26,823 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారు. 17,729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ ఆయా కమిటీలకు ప్రభుత్వం అప్పగించింది.

పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం ఈ వేసవిలోనే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా చెల్లించింది. రాష్ట్రమంతా ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. వాటి అధ్వర్యంలో అన్ని పాఠశాలలనూ కొత్త హంగులతో తీర్చిదిద్దబోతున్నది.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కార్యాలయము జల్‌పల్లి : రంగారెడ్డి జిల్లా

నెం.ఎ/686/2024 **బహిరంగ వేలం ప్రకటన** తేది : 06.06.2024

ఇందుమూలంగా జల్‌పల్లి మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా, 2024-25(01.04.2024 నుండి 31.03.2025) సంవత్సరమునకుగాను తైబజార్ రుసుము వసూలు చేయు హక్కు కల్పించుటకుగాను, ఈ దిగువ తెలిపిన తేది, సమయమున మునిసిపల్ కార్యాలయములో తేదీ: 12.06.2024 బుధవారము మధ్యాహ్నము 12.00 గంటలకు తైబజార్ బహిరంగ వేలము జరుపుటకు నిర్ణయించనైనది. ఈ వేలములో పాల్గొనదలచినవారు ధరావత్తును డి.డి. కమిషనర్, జల్‌పల్లి మునిసిపాలిటీ పేరిట చెల్లించి ఈ కార్యాలయములో నిర్ణీత సమయములో సమర్పించి వేలములో పాల్గొనవలసిందిగా కోరనైనది.

వేలము	నిర్ణయించిన తేది మరియు సమయము	ధరావత్తు
తైబజార్	12.06.2024 (బుధవారము) మధ్యాహ్నము 12.00 గంటల వరకు	1,00,000/-

వేలము యొక్క నియమ నిబంధనల కొరకు కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించగలరు.
సం/-
DIPR R.O.No.211-PP/CL/ADVT/1/2024-25, Dt: 07.06.2024 కమిషనర్, జల్‌పల్లి మునిసిపాలిటీ.

SIND CO-OPERATIVE URBAN BANK LTD.
HEAD OFFICE : 1-8-50/7, P. G. ROAD, SECUNDERABAD – 500 003
Phones: 040-27721220 – 27897911
Email : info@ sindbank.in, Website : www.sindbank.in
SIND BANK Estd. 1998

ELECTION NOTICE

All the members of The Sind Co-operative Urban Bank Ltd., Secunderabad, (Regd No:TA 1451) are hereby informed that the Elections to the posts of (15) Board of Directors of the Bank will be held on 22-06-2024 as per the Election Schedule given here under:

ELECTION SCHEDULE

SNo	Particulars	Time	Date	Place
1	Receipt of Nominations (in Form -II)	11.00A.M - 3.00P.M	12-06-2024 13-06-2024 14-06-2024	In the premises of The Sind Co-operative Urban Bank Limited, 1-8-50/7, P.G Road, Secunderabad-500003
2	Scrutiny of Nominations	10.30A.M Onwards	15-06-2024	Do
3	Withdrawal of the Nominations	11.00A.M - 5.00 P.M	16-06-2024	Do
4	Date of Poll(In case of Poll)	9.00 A.M - 4.00 P.M	22-06-2024	Sind Bhavan, Sindhi Colony, PG Road, Secunderabad-500003
5	Counting Of Votes (After Close of Poll) and declaration of results	5.00 P.M onwards	22-06-2024	Do

All the members, who are in the final list of voters are requested to exercise their voting rights in the said elections.

For further details, please contact the Election Officer on Phone: 9100115628.

Place: Hyderabad K Padmaja
Date: 07.06.2024 Deputy Registrar/Election Officer

పెద్దపల్లి జిల్లాలో చెక్‌డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పెద్దపల్లి జిల్లాలోని మానేరు వాగు చుట్టూ ఆయా గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులను ఇచ్చింది. ఈమేరకు సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా వేర్వేరుగా జీవోలతో ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మానేరు వాగు చుట్టూ చెక్‌డ్యాం నిర్మాణం కోసం రూ.27.09 కోట్లు మంజూరు చేశారు. అలాగే ఇదే మండలంలోని మంచరామి గ్రామంలో కూడా మానేరు వాగు చుట్టూ చెక్‌డ్యామ్ నిర్మించడాఇకి రూ.30.67 కోట్లు కేటాయించారు. ఇదిలావుండగా పెద్దపల్లి జిల్లా సిద్దులకుంట పునరుద్ధరణ పనుల కోసం రూ.2.23 కోటుకు మంజూరు ఇస్తూ రాహుల్ బొజ్జా ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల సీఈలతోపాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ చర్యలు తీసుకోవాలని ఆయా జీవోల్లో పేర్కొన్నారు.

రేపు గ్రూప్-1 ప్రిలిమ్స్

- 897 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 4.03 లక్షల మంది అభ్యర్థుల దరఖాస్తు: టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను ఆదివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 జిల్లాల్లోని 897 పరీక్షా కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు 4.03 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని వివరించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్లతోపాటు ఒక పోలీసు ఉన్నతాధికారిని కూడా నోడల్ ఆఫీసర్‌గా నియమించామని తెలిపారు. ప్రతి 20 కేంద్రాలకు ఒక రీజినల్ కోఆర్డినేటర్‌ను కూడా నియమించామని పేర్కొన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని వివరించారు.

అదేరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. ఉదయం పది గంటలకు అంటే పరీక్షా ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యేటపుడు హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు (ఒరిజినల్) వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్, మూడు నుంచి ఐదు కేంద్రాలకు ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను నియమించామని వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఆదివారం ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీని కోరామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, మ్యాథమెటికల్ టేబుల్స్, బ్యాగ్‌లు, ప్యాడ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తేవడాన్ని నిషేధించామని వివరించారు. హాల్‌టికెట్‌లో పొందుపర్చిన నిబంధనలను తప్పనిసరిగా అభ్యర్థులు పాటించాలని కోరారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1కు 4.03 లక్షల దరఖాస్తులొచ్చిన విషయం తెలిసిందే.

రామోజీరావుకి తీవ్ర అస్వస్థత

- ఐసీయూలో చికిత్స


(ఫైల్)

హైదరాబాద్ : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మెన్ రామోజీరావు శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని స్టార్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. అనారోగ్య కారణంగా రామోజీరావు గత కొంతకాలంగా ఇంటికే పరిమితమయ్యారు. ఇంట్లోనే ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం ఆరోగ్యం మరింతగా క్షీణించడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. రామోజీరావు ఆరోగ్య పరిస్థితిపై వైద్య వర్గాలు రాత్రి 10.30 గంటల వరకు ఎటువంటి ప్రకటనా విడుదల చేయలేదు.

అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లోకి ప్రవేశించిన సునీతా విలియమ్స్

ఆనందంతో డ్యాన్స్

వాషింగ్టన్ : భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ శుక్రవారం ఉదయం అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లోకి ప్రవేశించారని అమెరికా రోదసీ సంస్థ తెలిపింది. వీరిద్దరిని తీసుకెళ్ళిన నాసా బోయింగ్ స్టార్‌లైనర్ 5వ తేదీన ఫ్లోరిడాలోని కేప్ కేన్వరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుండి బయలుదేరి 26గంటల ప్రయాణం అనంతరం అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌తో అనుసంధానమైంది. వారిద్దరు లోపలకు ప్రవేశిస్తున్న దృశ్యాన్ని నాసా విడుదల చేసింది. అప్పటికే లోపల వున్న ఎక్స్‌పెడిషన్ 71 సిబ్బంది అయిన ఏడుగురు వ్యోమగాములు సునీత, బుచ్‌లను స్వాగతించారు. లోపలకు రాగానే సునీతా విలియమ్స్ ఆనందంతో డ్యాన్స్ చేస్తున్న వీడియోని నాసా పంచుకుంది.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తాం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తామని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నుంచి పున:ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా 3 నెలల సుదీర్ఘ విరామం తరువాత ఈ కార్యక్రమం తిరిగి ప్రారంభమైనం దున ప్రజల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి దరఖాస్తునూ పరిశీలించి సంబంధిత అధికారికి సిఫారసు చేస్తామని తెలిపారు. కాగా అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యా యి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120 దరఖా స్తులు, విద్యా శాఖకు సంబంధించి 43, మున్సిపల్ శాఖకు సంబం ధించి 43, హోం శాఖకు సంబంధించి 29, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 18, ఇతర శాఖలకు సంబంధించి 120 దరఖా స్తులు అందినట్టు ప్రజావాణి అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీలో కొత్తగా బయోమెడికల్ సైన్స్ కోర్సు

ఈ విద్యాసంవత్సరంనుంచి దోస్త్ ద్వారా సీట్ల భర్తీ

- కాలేజీలు, ఆస్పత్రులు, ఫార్మాసూటికల్ సంస్థలతో ఉన్నత విద్యామండలి ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ విద్యలో మరో కొత్త కోర్సు అందుబాటులోకి రానుంది. బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ (ఆనర్స్) నాలుగేండ్ల కోర్సును ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టింది. శుక్రవారం డిగ్రీ కాలేజీలు, ఆస్పత్రులు, బయో ఫార్మాసూటికల్ సంస్థలతో ఉన్నత విద్యామండలి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, రెడ్డీస్ ల్యాబోరేటరీస్, ఎంఎస్ఎన్ ల్యాబోరేటరీస్, ఫార్మా డీఈఎం సోల్యూషన్స్ డైరెక్టర్లు, ఉస్మానియా, నిమ్స్, మహావీర్ ఆస్పత్రుల నుంచి సీనియర్ వైద్యులు, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్, సైన్స్ కాలేజీ, రెడ్డి మహిళా కళాశాల, వివేకానంద కాలేజీ ప్రిన్సిపాళ్లు, ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రెటరీ, ఇతర ప్రయివేటు కాలేజీల నుంచి ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. ఈ మేరకు శ్రీరాం వెంకటేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 విద్యాసంవత్సరంలో 15 ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ (ఆనర్స్) కోర్సును ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఒక్కో కాలేజీలో 50 చొప్పున మొత్తం 750 సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. దోస్త్ రెండో విడత కౌన్సెలింగ్ ద్వారా సీట్లను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. పరిశ్రమ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఉపాధిని పెంపొందించే లక్ష్యంతోనే ఈ కోర్సును ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ ఆధారిత కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లుంటాయని వివరించారు. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు కార్పొరేట్ ఆస్పత్రులు, బయో ఫార్మాసూటికల్ పరిశ్రమలతోపాటు డయాగ్నస్టిక్ కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలుంటాయని తెలిపారు. వాటిలోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రయత్నం విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నిమ్స్‌లో మెదడు కణితి ఆపరేషన్ విజయవంతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనేక అరుదైన చికిత్సలు, శస్త్రచికిత్సలను విజయవంతం చేసిన నిమ్స్ మరో ఘనతను సాధించింది. ఆస్పత్రిలో న్యూరో సర్జరీ విభాగం డాక్టర్లు అత్యంత సంక్లిష్టమైన మెదడు కణితి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. తద్వారా తీవ్రమైన తల నొప్పి, వాంతులతో బాధ పడుతున్న సంగారెడ్డికి చెందిన నరహరి (35 ఏండ్లు) అనే వ్యక్తి ప్రాణాన్ని నిలిపారు. బాధితుడు న్యూరో సర్జరీ విభాగంలోని డాక్టర్ వై.తిరుమల్ నేతృత్వంలోని వైద్యుల బృందాన్ని చికిత్స కోసం సంప్రదించారు. అతడికి ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేసిన వైద్యులు మెదడు మధ్య భాగంలో అతి ముఖ్యమైన రక్తనాళాల మధ్యలో కణితి ఉన్నట్టు గుర్తించారు. దాని తీవ్రతను అంచనా వేసిన డాక్టర్లు 3డీ వెనోగ్రామ్ పరీక్ష ద్వారా ప్రి ఆపరేటివ్ ప్లానింగ్‌ను సిద్ధం చేశారు. గత వారం క్రానిటోమీ, అక్సిపిటల్ ట్రాన్ టెనోరియల్ అప్రోచ్ పద్ధతిలో శస్త్రచికిత్స పూర్తి చేశారు. ప్రస్తుతం నరహరి పూర్తిగా కోలుకున్నారు. ఆపరేషన్ చేసిన వైద్య బృందంలో ఉన్న డాక్టర్ తిరుమల్, డాక్టర్ నితిన్, డాక్టర్ విశాల్, డాక్టర్ దీపక్ తో పాటు న్యూరో సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ సుచంద, డాక్టర్ వంశీ క్రిష్ణ, అనేస్తేసియా, రేడియాలజీ విభాగాల బాధ్యులున్నారు. వారందరినీ నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఈ సందర్భంగా అభినందించారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి 24 నుంచి నిరసనలు

- టీఎంఎస్‌టీఏ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24 నుంచి నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్‌టీఏ) తెలిపింది. ఈ మేరకు మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు భూతం యాకమల్లు కలిసి నోటీసును ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులతోపాటు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. కారుణ్య నియామకాలు చేపట్టాలనీ, ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని సూచించారు.

జేఎల్ స్థాయి వేతనం, 2013 నుంచి 2018 వరకు రావాల్సిన సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్‌ను చెల్లించాలని తెలిపారు. ఈనెల 23 నాటికి బదిలీల షెడ్యూల్‌ను ఇవ్వాలనీ, మిగతా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే 24 నుంచి నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

కేజీబీవీల్లో హాస్టల్ పర్యవేక్షణ విధానం

సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో హాస్టల్ పర్యవేక్షణ విధానాన్ని అమల్లోకి తెస్తామని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ బీసీ గురుకులాల్లో హాస్టల్ పర్యవేక్షణ విధానాన్ని అమలు చేసి మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. దాన్నే కేజీబీవీల్లో అమలు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా యాప్‌ను రూపొందించి దాని సహాయంతో పర్యవేక్షణ చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు కేజీబీవీల్లో వంటసామగ్రి, కూరగాయలు, ఇతర అవసరాలకు సంబంధించిన కొనుగోలు చేసి ఆ బిల్లులను సమర్పించాలంటే జిల్లా కేంద్రాలకు రావాలని చెప్పారు. జిల్లా కేంద్రాల అధికారులు బిల్లులు మంజూరు కావాలంటే హైదరాబాద్‌కు రావాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఆ విధానానికి స్వస్తి పలికి ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తెస్తున్నామని వివరించారు. కూరగాయలు, ఇతర అవసరాలకు ఏమైనా కొనుగోలు చేస్తే ఆ బిల్లులను ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. దాన్ని పరిశీలించి బిల్లును చెల్లిస్తామని అన్నారు. వాటిని వాస్తవంగా కొనుగోలు చేస్తున్నారా, ఏమైనా దుర్వినియోగం జరుగుతుందా? అనేది తెలుసుకోవడానికి అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్ధారణ చేసుకుంటాయని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన భోజనం అందించడం కోసం ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అమలు చేయడం దీని ఉద్దేశమని అన్నారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I, 3RD FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD

O. A No. 53 OF 2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:
Canara Bank MCB Hyderabad Branch ... Applicant
And
M/s. Zaveri Jewellers and 6 others ...Defendants
To,
Sri. Nand Kishore Gupta, S/o. Sri Mahaveer Prasad, R/o. H.No.3-6-69/B/10, Avanti Nagar, Basheerbagh, Hyderabad, Telangana-500029. ...Defendant No.4

SUMMONS BY PAPER PUBLICATION

Whereas, OA/53/2024 was listed before Hon'ble presiding Officer/Registrar on 05.06.2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.6,18,64,496.68/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Registrar** on **08/07/2024** at **10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribunal on this the **6th day of June, 2024.**

Sd/- Registrar
DEBTS RECOVERY TRIBUNAL-I, Hyderabad

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీసు: గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది,** అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెంబరు	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఉనికి ఉన్నచో	బాకీపడిన మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేది & సమయం	ఇ-వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కొంపల్లి రాజా రమేష్ (రుణగ్రహీత), కొంపల్లి బాల శ్రీ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. LHDSK00001405934	ఇంటి నెం.2-11-52-1, సదరన్ పార్క్, వార్డు నెం.5, బ్లాక్ నెం.11, చాకలి బస్తీ, ఉప్పల్ గ్రామం, మండలం మరియు జిహెచ్‌ఎంసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ, ఉప్పల్ ఎన్‌ఏ హైదరాబాద్, తెలంగాణ-500039	రూ. 47,25,636/- జూన్ 04, 2024	Rs. 50,69,700/- / Rs. 5,06,970/-	08 జులై, 2024న ఉ.11.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు	16 జులై, 2024న మ.02.00 గం.ల నుండి 3.00గం.ల వరకు.

ఆన్‌లైన్ వేలం అనునది మా ఇ-వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**యూఆర్‌ఎల్ లింక్**-https://BestAuctionDeal.com) పై నిర్వహించబడును. తాకట్టుదారులు/నోటీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను **15 జులై, 2024న సా.5.00గం.లకు** ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లెనిచో ఈ సెక్యూర్డు అసెట్ షెడ్యూలు ప్రకారం విక్రయించబడును.

నిర్ణీత బిడ్డరుదారులు ధరావత్తు (ఈఎండి)ను ఆర్టీజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ-రిఫర్ చేయండి) **15 జులై, 2024న సా.4.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003** వారికి సమర్పించాలి. నిర్ణీత బిడ్డరుదారులు రిజిస్ట్రేషన్ ఫారం& బిడ్ నియమ నిబంధనల ఫారం యొక్క సంతకంచేసిన కాపీని కూడాను **15 జులై, 2024న సా.5.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003** వారికి సమర్పించాలి. ధరావత్తును **మల్కాజిగిరి** వద్ద చెల్లించబడునట్లు **'ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్'** వారిపేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు దాఖలుకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణలకు సంబంధించి దయచేసి **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **9920807300** పై లేదా **మా సేల్స్ & మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెట్** వారిని సంప్రదించండి.

ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు అధికారం అధీకృత అధికారికి ఉంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి దర్శించండి: https://www.icicihfc.com/

తేది: జూన్ 08, 2024 అధీకృత అధికారి
ప్రదేశం: మల్కాజిగిరి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతతకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.(3) ప్రకారం దిగదువ నిర్ణీత ఆస్తులను కాలంనెం.(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినది/చార్జ్ చేయబడినది, ఇందు దిగువ వివరించిన దాని బకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బకాయిలను రాబట్టుటలకు ప్రతిపాదిస్తున్నారు మరియు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అదిఅక్కడ అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు బకాయి కాలం(1) ప్రకాం రుణగ్రహీత(లు)మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిల మొత్తాల రికవరీ కొరకు **"ఆన్ లైన్"** ద్వారా వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలపేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ధరావత్తు మొత్తం	వేలం యొక్క తేది & సమయం	ధరావత్తు & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	ఎం నరహరి ఎం భాగ్య	ఫ్లాట్‌నెం.12, మంజుశంకర అపార్ట్‌మెంట్స్-పాత ఫ్లాట్ నెం.టిఎఫ్ 'ఏ' కొత్త ఫ్లాట్ నెం.12, బ్లాక్ సి, 3వ అంతస్తు, ఇంటి నెం.45-121/51/సి- 2, మంజుశంకర అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం.45-120/94, ప్లాట్ నెం.99 & 103, సర్వే నెం.631/1, 633, ప్రశాంత్ నగర్‌కాలనీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. హైదరాబాద్ తెలంగాణ-500047	06-03-2023	16,66,730	26-07-2023	12,00,000	1,20,000	24-06-2024 (11am -2pm)	22-06-2024 (upto 5pm)	8309926456

నియమ& నిబంధనలు

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారు పేరు
కంపెనీ పేరు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్. ఆక్షన్ టైగర్, హెల్ప్‌లైన్ నెం.: 079-35022160/ 149/ 182 సంప్రదించు వ్యక్తి: రామ్ శర్మ-8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్-యాక్సిస్ బ్యాంక్‌లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం-రూ.10,000/-. వెబ్‌పోర్టల్: (https://homefirst.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలంప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధరణ నియమాలు & నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణబారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలంకు ఉంచబడు ఆస్తి యొక్క టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలను సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణబారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/ బకాయిల బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

SARFAESI, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన.

రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుటు కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 08-06-2024, ప్రదేశం:హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్